క్లుప్తంగా

వైఎస్సార్ బీమా సాయం అందజేత

పగిడ్యాల: గుండెపోటుకు గురై మృతి చెందిన షేక్ శాలుమియ్య(49) కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సాయంగా మంజూరైన రూ.10 వేల నగదును పగిడ్యాల గ్రామ సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి శనివారం అందజేశారు. కుంట వీధికి చెందిన శాలుమియ్య గుండెపోటుకు గురై హఠాన్మరణం చెందారు. ఆ కాలనీ వలంటీర్ నరేష్ ఇచ్చిన సమాచారం మేరకు వెల్ఫేర్ అసిస్టెంట్ గణేష్ నామినీ అయిన మృతుని భార్య షేక్ శాలుబీకి బీమా సొమ్మును అందజేశారు.

బకాయిలు చెల్లించక పోతే భారీ జరిమానా

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు ఆర్టీవో కార్యాలయ పరిధిలో పలు వాహనాలకు సంబంధించి పెద్ద మొత్తంలో పన్ను బకాయిలున్నాయని వాటిని వెంటనే చెల్లించక పోతే భారీ మొత్తంలో అపరాధ రుసుము చెల్లించాల్సి వస్తుందని ఎంవీఐ ఏ సత్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఆత్మకూరు మండల పరిధిలో 800 కు పైగా వాహనాల యజమానులు 6 నెలల నుంచి 24 నెలల వరకు పన్ను బకాయిలు ఉన్నారని, పన్ను చెల్లించకుండానే వాహనాలను తిప్పుతున్నారన్నారు. వెంటనే పన్నులు చెల్లించక పోతే ఆయా వాహనాలను జప్తు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అలా చేస్తే బకాయి మొత్తానికి మూడింతలు అపరాధుసుముగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

పిల్లల్ని మధ్యాహ్నం నిద్రపుచ్చాలి



నిద్రకుపక్రమించిన విద్యార్థుల వద్ద ఏసీడీపీఓ మంగవల్లి

పాములపాడు:అంగన్ వాడీ కేంద్రాల్లో పిల్లల్ని మధ్యాహ్నం భోజనం తర్వాత నిద్రపుచ్చాలని ఏసీడీపీఓ మంగవల్లి సూచించారు. శనివారం మండలకేంద్రంలోని, కంబాలపల్లి అంగన్ వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాములపాడులో నూతన అంగన్‌వాడీ సెంటర్ భవనం పూర్తై సంవత్సరం అయినప్పటికీ రంగులు వేయకుండా అసంపూర్తిగా ఉంచారని, అందువల్లే నూతన భవనంలోకి వెళ్లలేదని అంగన్ వాడీ టీచర్ శివలక్ష్మి ఆమె దృష్టికి తీసుకెళ్లగా.. ఎంపీడీఓ గోపికృష్ణకు ఫోన్‌లో విషయం తెలిపారు. కాగా సోమవారం తన కార్యాలయంలో సంప్రదించాలని ఎంపీడీఓ తెలిపినట్లు ఏసీడీపీఓ వివరించారు.

ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోండి

ఆత్మకూరు: పట్టణంలోని ఎన్‌హెచ్ -167కే హైవే కల్వకుర్తి-నంద్యాల రహదారిలోని చక్రం హోటల్ వెనుక ఇళ్ల స్థలాలు కోల్పోయిన లబ్ధిదారులు ఇళ్లస్థలం కోసం మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్‌హెచ్ 167 లో 131 మంది ప్లాట్లను కోల్పోయారని, వారిలో 80 మంది మాత్రమే ఇంటి స్థలాల కోసం మళ్లీ దరఖాస్తు చేసుకున్నారన్నారు. మిగిలిన 51 మంది మున్సిపల్ కార్యాలయం పనిదినాల్లో దరఖాస్తులు అందజేయాలని కోరారు. వీటిని ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి చేతులమీదుగా తిరిగి ఇంటి స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

విజిలెన్స్ తనిఖీలు

నందికొట్కూరు: ప్రభుత్వ వైద్యశాలలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సునీల్‌కుమార్ శనివారం తనిఖీ చేశారు. ఓపీ రికార్డులను, నూతన భవనానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. నూతన వైద్యశాల పరిసరాలను పరిశీలించారు. ఈయన వెంట వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలి

నంద్యాలటౌన్: పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ ఆశా నోడల్ అధికారి తమ పరిధిలో జాతీయ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలైన మాతా శిశు సంరక్షణ సేవలైన ఆర్‌సీహెచ్ పోర్టర్, హెచ్‌ఎంఐఎస్ పోర్టల్, సీఎస్‌ఎస్‌ఎం, మిషన్ ఇంద్ర ధనుష్‌ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకటరమణ సూచించారు. శనివారం జిల్లాలోని పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీలలో పని చేస్తున్న నోడల్ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. డీఎంఅండ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతి ఇంటిని సర్వే చేసి సకాలంలో టీకాలు వేయించుకొని 0-5 సంవత్సరాల పిల్లలకు, గర్భవతుల జాబితా తయారు చేసి వారికి ఆగస్ట్, సెప్టంబర్, అక్టోబర్ నెలల్లో వ్యాధినిరోధక టీకాలు వేయించాలని చెప్పారు. ప్రోగ్రాం అధికారులు శారదా బాయి, మల్లికార్జునరెడ్డి, కాంతారావు నాయక్, చంద్రశేఖర్, జగదీష్ సుజాత పాల్గొన్నారు.

విద్యార్థులకు సెమిస్టర్-2 పాఠ్యపుస్తకాలు

- పాఠశాలల్లో పంపిణీ చేసిన హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు
- ఒక్కరోజులోనే వందశాతం పూర్తి

నందికొట్కూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తోంది. ఇందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు నాడు-నేడు కింద కోట్లాది రూపాయలు ఖర్చు చేసి, అభివృద్ధి పనులు చేపట్టి కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దింది. ఈ క్రమంలోనే పాఠశాలలు పునః ప్రారంభమైన తొలి రోజే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు (సెమిస్టర్ -1), నోట్ పుస్తకాలు, యూనిఫాం, బూట్లు తదితర తొమ్మిది రకాల వస్తువులతో కూడిన జగనన్న విద్యాకానుక (జేవీకే కిట్ల)ను ప్రభుత్వం అందజేసింది. అలాగే రెండో సెమిస్టర్‌కు సంబంధించి సెమిస్టర్ ప్రారంభానికి ముందే శనివారం అన్ని ప్రభుత్వ స్కూళ్లలో పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్‌లను నియోజకవర్గం పరిధిలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఒక్కరోజులోనే వందశాతం పంపిణీ పూర్తిచేశారు.

వివిధ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ

ఆత్మకూరు: ఆత్మకూరు మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, జిల్లా పరిషత్ పాఠశాలల్లో శనివారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. పట్టణంలోని తాన ఎంపీపీ స్కూల్ నందు ఎంఈఓ జానకీరాం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ రోజు వివిధ పాఠశాలల్లో 15,676 పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.



ఆత్మకూరు తాన ఎంపీపీ పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్ఈఓ జానకీరాం

పగిడ్యాల మండలంలో 10వేల పుస్తకాల పంపిణీ

పగిడ్యాల: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన సెమిస్టర్-2 పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసినట్లు మండల విద్యాధికారి సుభాన్ తెలిపారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంఈఓ మాట్లాడుతూ మండలానికి మండలానికి 8961 పాఠ్యపుస్తకాలు మంజూరయ్యాయని, వీటిని 1వ తరగతి నుంచి 10వ తరగతి చదివే ప్రతి విద్యార్థికి అందజేశామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్‌రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



రుద్రవరం ఎంపీపీస్కూల్లో పుస్తకాలు చూపుతున్న విద్యార్థులతో ఎంఈఓ బాలానాయక్



పగిడ్యాలలో సెమిస్టర్ 2 పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ సుభాన్



బ్రాహ్మణకొట్టూరు జెడ్పీ హైస్కూల్లో పాఠ్యపుస్తకాలను చూపుతున్న విద్యార్థులు



దేవనూరు జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేస్తున్న హెచ్‌ఎం



కొత్తపల్లి మండలంలోని దుద్యాల గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో..



ఇందిరేశ్వరం ఎంపీపీ స్కూల్‌లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం రఫీక్

వలంటీర్ల సందేశం: విపత్కర పరిస్థితుల్లో అన్నీ తానై..

కరోనా సమయంలో ఇళ్లల్లోంచి బయటకు వచ్చేందుకు ప్రజలు వెనకంజవేసిన సమయంలో మండలంలోని తాటిపాడు గ్రామానికి చెందిన చక్రవర్తి అన్నీ తానై సేవలు అందించి గ్రామస్తుల ప్రశంసలు అందుకున్నాడు. అతని పరిధిలో 72 కుటుంబాల ప్రజలుండగా వారిలో 34 కుటుంబాల వారికి ప్రతి నెలా తెల్లవారకముందే పింఛన్లు అందజేసి కుటుంబ సభ్యుడిలా మారాడు. అలాగే వీధుల్లో బ్లీచింగ్ పొడరు చల్లించటం, వైద్యసిబ్బందితో ఇంటింటికి వెళ్లి కరోనా లక్షణాలు, వ్యాప్తి గురించి తెలియజేయటంతో పాటు వారికి అప్రమత్తం చేశాడు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారికి వివరాలు తెలియజేసి, దరఖాస్తులు స్వీకరించి లబ్ధిచేకూరేలా చేస్తూ గ్రామస్తుల మన్ననలు పొందుతున్నాడు.

– జూపాడుబంగ్లా



కరోనా సమయంలో వైద్యసిబ్బందితో వెంటకరమణమ్మ ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించుకొంటున్న వలంటీరు చక్రవర్తి

సంక్షేమ పథకాలు వచ్చేలా చేశాడు



కరోనా పేరు వింటే భయపడే సమయంలో వలంటీరు చక్రవర్తి ధైర్యంగా మా ఇంటివద్దకు వచ్చి నాభర్తకు వికాలంగుల పింఛన్ ఇచ్చివెళ్లేవాడు. ఆరోగ్య సిబ్బందితో వచ్చి కరోనా వ్యాపించకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేసేవాడు. ప్రభుత్వం ఏ పథకం మంజూరు చేసినా వెంటనే తెలియజేయటంతోపాటు మా వద్ద అవసరమైన జిరాక్సు కాగితాలు తీసుకెళ్లి మాకు పథకాలు వర్తించేలా చేస్తున్నాడు. ఇప్పటిదాకా మాకు వైఎస్సార్ చేయూత, పింఛన్‌కానుక, వైఎస్సార్ ఆసరా, రైతుభరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి పథకాలు వచ్చేలా చేశాడు. వలంటీర్ల సేవలు పేదలకు ఎంతో అవసరం. – **వెంకటరమణమ్మ, తాటిపాడు**

విద్యార్థి బస్సు నడపాలి

జూపాడుబంగ్లా: పాఠశాలలు, కళాశాలల వేళకు మండ్లెం గ్రామంలో ఆత్మకూరు, నందికొట్కూరు డిపోల ఆర్టీసి బస్సులు నిలపటం లేదని విద్యార్థులు కేజీ రోడ్డుపై శనివారం రాస్తారోకో నిర్వహించారు. విద్యార్థులు మాట్లాడుతూ గ్రామం నుంచి నిత్యం సుమారు 120 మంది నందికొట్కూరు పట్టణంలోని పాఠశాలలు, కళాశాలలకు విద్యను అభ్యసించేందుకు వెళ్తున్నట్లు తెలిపారు. తమ డిపో పరిధిలో బస్సు పాసులు తీసుకోవడం లేదుకదా అని ఆత్మకూరు డిపో బస్సులు గ్రామంలో నిలపడం లేదని, నందికొట్కూరు డిపో నుంచి విద్యార్థి బస్సు ప్రస్తుతం రద్దు చేశారన్నారు. దీంతో అటు ఆత్మకూరు బస్సులు ఆపక, నందికొట్కూరు బస్సులు రాక పాఠశాలలకు సమయానికి చేరుకోలేకపోతున్నామని వాపోయారు. కాగా, అదే సమయంలో విధులకు వెళ్తున్న జూపాడుబంగ్లా తహసీల్దార్ పుల్లయ్యయాదవ్ కారుదిగివచ్చి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యను తెలుసుకున్నారు. వెంటనే డిపో మేనేజర్లతో మాట్లాడారు. పాఠశాలలు, కళాశాలల వేళకు ఆత్మకూరు బస్సులు మండ్లెం గ్రామంలో నిలిపేలాచేస్తామని డిపో మేనేజర్ హామీనిచ్చారు. అలాగే నందికొట్కూరు డిపో నుంచి మండ్లెం గ్రామానికి విద్యార్థి బస్సును పునఃప్రారంభిస్తామని డిపో మేనేజర్ నాగేశ్వరరావు తహసీల్దార్‌కు చెప్పడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

వదలని వాన

కొత్తపల్లి: నాలుగురోజుల నుంచి వదలకుండా వర్షం పడుతుంది. దీంతో ఎక్కడ చూసిన వర్షపునీరు నిలుస్తుంది. మండలంలో శనివారం 27.8 మి.మీల వర్షపాతం నమోదు అయింది. ఎక్కడ చూసిన వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పొలాల్లో వర్షపునీరు నిలించింది. ఆయా గ్రామాలలోని కాలనీలలో వర్షపు నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఖరీఫ్‌లో సాగుచేసుకొన్న మొక్కజొన్న, పత్తి, కంది, వరి పంటలు కళకళలాడుతున్నాయి.

జూపాడుబంగ్లాలో24.2మిల్లీమీటర్ల వర్షపాతం

జూపాడుబంగ్లా: అల్పపీడన ప్రభావం వల్ల మండలంలోని వివిధ గ్రామాల్లో నాలుగు రోజుల నుంచి ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. మండలంలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు కురిసిన వర్షం 24.2మిల్లీ మీటర్లుగా నమోదైనట్లు ఏఎస్ఓ హనుమంతు తెలిపారు.

బడిఈడుపిల్లలు బడిలోనే ఉండాలి

కొత్తపల్లి: బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని ఎంఈఓ-2 ఈనాయతుల్లా అన్నారు. శనివారం మండలంలోని దుద్యాల గ్రామంలో జెడ్పీహెచ్ పాఠశాలలో గ్రామవలంటీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 6 నుంచి 18 సంవత్సరాలలోపు పిల్లలందరూ బడిలోనే ఉండే విధంగా చూడాలన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఎందుకు డ్రాపౌట్ అవుతున్నారన్న విషయాలను సేకరించి వారిని పాఠశాలకు వచ్చే విధంగా కృషిచేయాలన్నారు. 2023-24 విద్యాసంవత్సరంలో పదో తరగతి ఫెయిల్ అయి ఇంటివద్ద ఉన్న విద్యార్థులను మరళ పాఠశాలలో చెర్పుకునేందుకు వారి తల్లిదండ్రులను స్వయంగా కలసి అవగాహన కలిప్ంచారు.

బావులకు రక్షణ గోడలు నిర్మించాలి

కొత్తపల్లి: ఆత్మకూరు నుంచి సంగమేశ్వరం వరకు రోడ్డు పక్కన ఉన్న వ్యవసాయ బావులకు రైతులచే రక్షణ గోడలు నిర్మించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు బొల్లు ప్రసాద్ బాబు యాదవ్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ స్వాములు డిమాండ్ చేశారు. శనివారం లింగాపురం గ్రామ సమీపంలోని ప్రమాదకరమైన బావులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇంద్రాకర్, రాము, దేవ, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

ఆలయాభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దు

కొత్తపల్లి: మండల పరిధిలోని కొలను భారతిదేవి అమ్మవారి ఆలయ అభివృద్ధికి ఎవ్వరు అడ్డంకులు సృష్టించకూడదని సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ కోరారు. శనివారం రోజు శివపురం గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల అంగీకారంతో 2021 సంవత్సరంలో 20 మందితో కొలను భారతి సమితి ఏర్పాటు చేశారని తెలిపారు. అమ్మవారి సన్నిధిలో పలు సేవా కార్యక్రమాలతో పాటు అభివృద్ధికి కృషి చేశారన్నారు. భక్తుల కోరిక మేరకు శివపురం గ్రామంలో ఆలయానికి వెళ్లే దారిలో ఆర్చి నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అయితే కొందరు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం దానికి అడ్డంకులు సృష్టించడంతో పనులు నిలుపుదల చేయాల్సి వస్తుందన్నారు. ఆలయాధికారులు నిజనిజాలు పరిశీలించి అడ్డంకులు సృష్టించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో కొలనుభారతి సేవసమితి సెక్రటరీ ఎల్లనాయుడు, సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు

తంగడంచ ఫారంలో కంది పంట సాగు

జూపాడుబంగ్లా: తంగడంచ విత్తనోత్పత్తిక్షేత్రంలో ఖరీఫ్ సీజన్‌కు గాను ఇప్పటిదాకా 110 ఎకరాల్లో ఎల్ఆర్‌జీ-52 రకం కంది విత్తనాలు సాగుచేసినట్లు ఏఓ కిషోర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కుగాను 215 ఎకరాల్లో కందిపంట సాగు చేయాలన్నది లక్ష్యం కాగా అందులో ఇప్పటిదాకా 110 ఎకరాల్లో విత్తనాలు వేశామని చెప్పారు. మిగిలిన 115ఎకరాల్లో వర్షం తగ్గిన తర్వాత కంది విత్తనాలు సాగుచేస్తామన్నారు. మరో 285ఎకరాలు సాగుచేసేందుకు భూములున్నా అందులో ముళ్లపొదలు పెరిగినట్లు తెలిపారు. వాటిని తొలగించి పంటల సాగుకు అనుమతులివ్వాలని కోరుతూ ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు వెల్లడించారు.

కొండచిలువల కలకలం



కొండచిలువను పట్టుకున్న మోహన్

మహానంది: మహానంది పుణ్యక్షేత్రం పరిధిలోని ఓ దుకాణంలో శనివారం తెల్లవారుజామున కొండచిలువ కలకలం రేపింది. ఆలయ పరిధిలోని కరివేన సత్రం ముందు ఉన్న షా పు వద్ద కొండచిలువ కనిపించడంతో స్థానికు లు భయాందోళనకు గురయ్యారు. వెంటనే వారు విషయాన్ని స్థానిక అయ్యన్ననగర్ గ్రామానికి చెందిన స్నేక్ క్యాచర్ మోహన్‌కు సమాచారం అందించారు. దీంతో మోహన్ సంఘటన స్థలానికి చేరుకుని కొండచిలువను పట్టుకుని సమీపంలోని నల్లమల అడవిలో వదిలేశారు. అలాగే బండిఆత్మకూరు మండల కేంద్రంలో కొండచిలువ ఇంట్లోకి ప్రవేశించింది. మిడుతూరు రమేష్ ఇంట్లోకి రావడంతో అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. వారు కొండచిలువను పట్టుకుని సమీప అడవిలో వదిలేశారు.

వలంటీర్లపై దుష్ప్రచారం చేయడం తగదు

- ఎథిక్స్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే శిల్పా శిల్పా చక్రపాణిరెడ్డి
- ప్రతికుటుంబానికి పథకాలు అందించడమే ధ్యేయం
- శ్రీపతిరావు పేటలో జగనన్న సురక్ష కార్యక్రమం



శ్రీపతిరావు పేటలో సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి

ఆత్మకూరు: రాష్ట్రంలో ప్రతిపక్షాలు వలంటీర్లను విమర్శించడం తగదని ఎథిక్స్ కమిటీ చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి అన్నారు. మండలంలోని శ్రీపతిరావు సచివాలయం వద్ద శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీన తెల్లవాక ముందే వలంటీర్లు అవ్వా, అత్తా అంటూ ఇళ్లకు వెళ్లి నిద్రలేపి తక్కున పింఛన్ అందజేస్తూ వలంటీర్ వ్యవస్థకే వన్నెతెచ్చారన్నారు. సంక్షేమ పథకాలను అర్హత ఆధారంగా వారి ఇళ్లవద్దకు వెళ్లి అందిస్తున్న వలంటీర్లపై సినీనటుడు పవన్‌కల్యాణ్, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు కించపరిచేలా మాట్లాడడం తగదన్నారు. వలంటీర్లపై పోటీ చేసే సత్తా పవన్‌కల్యాణ్‌కు ఉందా అంటూ సవాల్ విసిరారు. ఇప్పటికే ప్రతి పేద వానికి సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంలో 99 శాతం లక్ష్యాన్ని పూర్తి చేశారని, కేవలం మిగిలిన 1 శాతం లక్ష్యం కోసం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సర్టిఫికెట్లును అందజేస్తున్నామని చెప్పారు. ఈ సర్టిఫికేట్లతో మరో మారు అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. అనంతరం ఇందిరేశ్వరం, శ్రీపతిరావు పేట గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు.

వలంటీర్ లావణ్యకు రూ.20 వేలు ఆర్థిక సాయం

ఇందిరేశ్వరం గ్రామానికి చెందిన వలంటీర్ లావణ్య భర్త ఇటీవల రుద్రవరం గ్రామం వద్ద బైక్ ప్రమాదంలో మృతి చెందడంతో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మానవతా దృక్పథంతో వలంటీర్ లావణ్య కుటుంబానికి తన వంతుగా రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. ప్రమాదంలో లావణ్య కూడా గాయపడటంతో వైద్య ఖర్చులకు, ఇంకా అవసరం అయితే పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని, ఎలాంటి ఇబ్బందులు పడవద్దని భరోసానిచ్చారు. . అంతకుముసుపు ఎమ్మెల్యేకు గ్రామసర్పంచ్ వాణి,పుల్లారెడ్డి, సుబ్బారెడ్డి, శంకరయ్య, ఆంజనేయులు, రమేష్, అంబయ్యలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గజమాలలు, పుష్పగుచ్చాలు అందించి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షులు సయ్యద్ మీర్, రాజమోహన్‌రెడ్డి, ఎంపీపీ తిరుపాలమ్మ, సర్పంచ్‌వాణి, పుల్లారెడ్డి, శంకరయ్య, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు అండగా ఉంటా

వెలుగోడు: నిస్వార్థంగా సేవ చేస్తున్న వలంటీర్ల జోలికి వచ్చి, అనవసరంగా మాట్లాడితే ప్రతిఘటించాలని, వారికి అండగా ఉంటానని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. శనివారం వెలుగోడు 3వ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో 551 వినతులకు గాను 520 పరిష్కరించారు. మిగతా 31 సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. ఇటీవల ఎథిక్స్ కమిటీ చైర్మన్‌గా శిల్పా చక్రపాణిరెడ్డి నియామకం పొందడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు.కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ దేశం తిరుపంరెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, జెడ్పీటీసీ అమీరున్‌బీ, సర్పంచ్ వేల్పుల జయపాల్, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రెండు చోట్ల ఓడిపోయిన నువ్వు రాష్ట్రాన్ని మారుస్తావా?

మహానంది: రెండు చోట్ల ఓడిపోయిన నువ్వు రాష్ట్రాన్ని మారుస్తావా, నాలుగు సినిమా డైలాగులు చెప్తే నిజమైపోతాయా పవన్ అంటూ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం నియోజకవర్గ సీనియర్ నేత శిల్పా భువనేశ్వర్‌రెడ్డితో కలిసి గోపవరం గ్రామంలో శనివారం సాయంత్రం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. 1,416 మంది దరఖాస్తులు చేసుకోగా 1,411 మందికి ధ్రువీకరణ పత్రాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, జెడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి, సర్పంచ్ వంకె సుదర్శనం, కన్వీనర్ కొమ్మా మహేశ్వరరెడ్డి, ఎంపీటీసీ రాఘవేంద్ర, నాయకులు అశోక్‌రెడ్డి, పుల్లయ్య యాదవ్, ఏవీ కృష్ణారెడ్డి, కోలా శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.



వెలుగోడులో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పవర్‌స్టార్ కాదు ప్యాకేజీ స్టార్

పవన్ కల్యాణ్ పవర్‌స్టార్ కాదని, ప్యాకేజీ స్టార్ అని ఎమ్మెల్యే అన్నారు. బండిఆత్మకూరు మండలం లింగాపురంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేసు వెంకట్రామిరెడ్డి, సర్పంచ్ రాధమ్మ , ఎంపీటీసీ అర్జున్, నాయకులు ధరణీధర్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

నందికొట్కూరు: మణిపూర్ ఘటనలో నిందితులను వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలని సీపీఐ జిల్లా నాయకులు రఘురామూర్తి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని జైకిసాన్ పార్కు నుంచి పటేల్ సెంటర్ వరకూ సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పటేల్ సెంటర్‌లో కేజీ రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మే 4వ తేదీన మహిళలను నగ్నంగా రోడ్డుపై నడిపించి అత్యాచారం చేసినా, బీజేపీ ప్రభుత్వం వెంటనే ఎందుకు కేసు నమోదు చేయలేదని మండి పడ్డారు. సుప్రీం కోర్టు సుమోటోగా కేసు తీసుకునప్పటికీ దుండగులను శిక్షించకుండా బీజేపీ ప్రభుత్వం కాలయాపన చేయడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. సీపీఐ నాయకులు శ్రీనివాసులు, వినోద్, దినేష్, వీరేంద్ర పాల్గొన్నారు.

ఆత్మకూరు: మణిపూర్ ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం ఆ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ప్రసాద్, ప్రతాప్ పాల్గొన్నారు.

- ఒకే రోజులో ఆరోగ్యశ్రీ కార్డు అప్‌డేట్



ప్రజాప్రతినిధుల, అధికారుల చేతుల మీదుగా ఆరోగ్యశ్రీ కార్డు అందుకుంటున్న స్వాములు

పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామానికి చెందిన స్వాములు అనే వ్యక్తికి చెందిన ఆరోగ్యశ్రీ కార్డును అప్‌డేట్ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అప్‌డేట్ చేసిన ఆరోగ్యశ్రీ కార్డు అందుకున్న లబ్ధిదారుడి ఆనందం అంతా ఇంతా కాదు. ప్రభుత్వ, కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం చేయించుకోవడానికి ఆరోగ్యశ్రీ కార్డు సంజీవినిగా పనిచేస్తోందని సంతోషం వ్యక్తం చేశారు.

‘జగనన్న సురక్ష’తో అర్హులందరికీ పథకాలు

పాములపాడు:అర్హత ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారికి లబ్ధిచేకూర్చేందుకే జగనన్న సురక్ష శిబిరం అని ఎంపీడీఓ గోపీకృష్ణ, తహసీల్దార్ రత్నరాధిక అన్నారు. శనివారం మండలంలోని జూటూరు-2 సచివాలయ పరిధఇలోని తుమ్మలూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. సర్పంచు వరప్రసాద్ మాట్లాడుతూ జెడ్పీటీసీ జ్యోతి రామలింగేశ్వర రెడ్డి సహకారంతో గ్రామంలో 2 కిలో మీటర్లు సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు వడివడిగా జరుగుతున్నాయని అన్నారు. అనంతరం 112 ధ్రువీకరణ పత్రాలు ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హాజీరాబీ, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు రామలింగేశ్వరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఏఓ ఫణీశ్వరరెడ్డి, జేఈ రాఘవేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు రూరల్ : మండలంలోని బిజినవేముల గ్రామంలో అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ రవియాదవ్ చేతుల మీదుగా 1496 మందికి ధ్రువ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్‌బాబు, ఎంపీడీఓ శోభారాణి, డీటీ సత్యనారాయణ పాల్గొన్నారు.



తుమ్మలూరులో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

కొత్తపల్లి: మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచు మశమ్మ అధ్యక్షతన జరిగింది. 507 మందికి కుల ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ పత్రాలు 497, కౌలుకార్డులు 25, ఆధార్ కార్డుకు మొబైల్‌నెంబర్ యాడ్ 10 సర్టిఫికెట్ల పంపిణఈ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మేరి, డీటీ పెద్దన్న, ఎంఈఓ శ్రీరాములు, ఎంపీటీసీ సోమల ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా: మండలంలోని తరిగోపుల గ్రామంలో వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సుజాత, పి.లింగాపురం సర్పంచ్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి నాగార్జునరెడ్డి అధ్యక్షతన జగనన్నసురక్ష కార్యక్రమం నిర్వహించారు. తరిగోపుల, పి.లింగాపురం, రామసముద్రం గ్రామాలకు చెందిన 365 మందికి ఉచితంగా పలురకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లయ్యయాదవ్, ఎంపీడీఓ సుబ్రమణ్యశర్మ, ఏఓ కృష్ణారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు కృష్ణారెడ్డి, అల్లిసాహెబ్, నాగేశ్వరరెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిడుతూరు: మండల పరిధిలోని వీపనగండ్ల గ్రామ సర్పంచ్ చందాపురం భారతి అధ్యక్షతన, చింతలపల్లి గ్రామంలో తహసీల్దార్ ప్రకాష్‌బాబు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వీపనగండ్ల గ్రామ సచివాలయ పరిధిలో 1016, చింతలపల్లి గ్రామంలో 610 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జగనన్న సురక్ష టాస్క్‌ఫోర్స్ అధికారి, ఎస్ఆర్‌బీసీ డీడీ శ్రీనివాసులు, ఎంపీడీఓ జీఎస్‌ఎస్‌రెడ్డి, తహసీల్దార్ ప్రకాష్‌బాబు పాల్గొన్నారు.

పగిడ్యాల: మండల పరిధిలోని నెహ్రూనగర్ సచివాలయం-2 నందు సర్పంచ్ రాజేశ్వరి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జరిగింది. 750 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ వెంకటరమణ, డిప్యూటీ తహసీల్దార్ మురళీ, ఎంపీటీసీ చంద్రమోహన్‌నాయుడు, మాజీ ఎంపీటీసీ పాలూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మహానందీశ్వరుడి సన్నిధిలో ..

మహానంది: మహానందీశ్వరుడి సన్నిధిలో అగ్రికల్చర్ డైరెక్టర్ ఆఫ్ రీసర్చ్ ఎల్.ప్రశాంతి శనివారం పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆమె శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేసుకున్నారు. పూజల అనంతరం ఆమెకు స్థానిక అలంకార మండపంలో స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు.

వీబీఆర్ వద్ద మరో 3 పుట్టీలు మాయం

వెలుగోడు: బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద పుట్టీల చోరీలు కలవరం రేపుతున్నాయి. ఈ నెల 20వ తేదీన మూడు పుట్టీలు మాయం కాగా, శనివారం మరో మూడు పుట్టీలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గతంలో జరిగిన ఘటనపై దర్యాప్తు కొనసాగుతుండగా ఈశ్వరయ్య, ఉసేనప్ప, శివలకు చెందిన పుట్టీలను కూడా దొంగలు అపహరించారు. దీనిపై పోలీసులు సీరియస్‌గా విచారణ చేపట్టారు. ఆత్మకూరు డీఎస్పీ పుట్టీల చోరీపై ఆరా తీసినట్లు సమాచారం